రాష్ట్ర పథక నిర్దేశకుల వారి కార్యాలయము:
రాజీవ్ విద్యా మిషన్ (సర్వ శిక్ష అభియాన్):
ఆం.ప్ర.: హైదరాబాదు.

**సంచార లేఖ సం.766/ఎ4/రా.వి.మి.(స.శి.అ.)/2013, తేది: 31-05-2013.**

**విషయము:-** ఆర్ .వి యం (స.శి. అ.) – ఆర్థిక & లెక్కల విభాగము – లెక్కల నిర్వహణకు సంబంధించి ఎం.ఐ.ఎస్. కో-ఆర్డినేటర్లకు విధులు & బాధ్యతలు అప్పగింత – ఆదేశముల విడుదల.

**నిర్దేశము:-** ఈ కార్యాలయపు ఉత్తర్వుల సం.766/ఎ4/రా.వి.మి.(స.శి.అ.)/2013, తేది: 09-05-2013.

*****

ఇందుమూలముగా రాష్ట్రములోని యావన్మంది ప్రాజెక్ట్ అధికారులకు తెలియజేయునది ఏమనగా పైన పేర్కొన్న నిర్దేశము ద్వారా ఇచ్చిన ఆదేశముల మేరకు హాజరైన మండల స్థాయి ఎం.ఐ.ఎస్. కో-ఆర్డినేటర్లకు ఉప జిల్లా స్థాయి కార్యాలయములు అనగా మండల విద్యా వనరుల కేంద్రములు, పాఠశాల యాజమాన్య సంఘాలు నిర్వహించవలసిన లెక్కలపై ఒక రోజు శిక్షణా కార్యక్రమము నిర్వహించుట మరియు వారు సదరు లెక్కలపై శిక్షణానంతరము పరీక్ష వ్రాయుట కూడా జరిగినది.

అట్టి శిక్షణానంతరము వారి సూచనల మేరకు మరియు (8) జిల్లాల లోని పాఠశాలల లెక్కల తనిఖీ చేసిన ఆడిటర్ నివేదికల సమీక్ష చేసిన అనంతరము ఈ క్రింది అధికారములు, విధులు మరియు బాధ్యతలను మండల స్థాయి ఎం.ఐ.ఎస్. కో-ఆర్డినేటర్లకు అప్పగించి ఉప జిల్లా స్థాయి కార్యాలయములు అనగా మండల విద్య వనరుల కేంద్రములు, పాఠశాల యాజమాన్య సంఘాల ఆర్థిక నిర్వహణ వ్యవస్థను పటిష్ట పరచవలెనని నిర్ణయించడమైనది.

I. ప్రతి మండలములో గల ఉప జిల్లా స్థాయి కార్యాలయములు అనగా మండల విద్యా వనరుల కేంద్రము (MRC), పాఠశాలల సముదాయిక వనరుల కేంద్రములు (CRCs), పాఠశాల యాజమాన్య సంఘాల (SMCs) లెక్కలు సక్రమముగా ఏ రోజుకు ఆ రోజు నిర్వహించాల్సిన బాధ్యత ఇకపై ఎం.ఐ.ఎస్. కో-ఆర్డినేటర్ దే. అతడు/ఆమె తన పరిధిలో గల అట్టి ఉప జిల్లా స్థాయి కార్యాలయముల లెక్కలు నిర్వహించాల్సి ఉంటుంది. మండల విద్యాధికారులు మరియు ప్రధానోపాధ్యాయులు ఎం.ఐ.ఎస్. కో-ఆర్డినేటర్ కు తగు విధముగా సహకరించవలసి ఉంటుంది.

II. సంబంధిత మండల విద్యాధికారి తన కార్యాలయపు లెక్కలు నిర్వహణను అప్పగించడమే కాక క్రమానుగతముగా జరిగే మండల స్థాయి సమావేశములలో ఎం.ఐ.ఎస్. కో-ఆర్డినేటర్ ను అనుమతించి ప్రధానోపాధ్యాయులతో సంబంధిత పాఠశాలల సముదాయిక వనరుల కేంద్రములు (CRCs), పాఠశాల యాజమాన్య సంఘాల (SMCs) లెక్కలు గూర్చి, జిల్లా స్థాయి అధికారులకు సకాలములో సమర్పించాల్సిన నివేదికల గూర్చి చర్చకు విధిగా అవకాశము కల్పించాలి; తగు సమయము కేటాయించాలి. తన మండల పరిధిలో గల అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులనూ సమన్వయ పరిచి రాజీవ్ విద్యా మిషన్ వారికి అవసరమైన నివేదికలు సకాలములో సమర్పించేటట్లు చూడాల్సిన బాధ్యత సదరు మండల విద్యాధికారిది.

III. ఆర్థిక నిర్వహణ వ్యవస్థకు సంబంధించి ఎం.ఐ.ఎస్. కో-ఆర్డినేటర్లందరినీ ఫైనాన్స్ & అక్కౌంట్స్ అధికారి యొక్క అధికార పరిధిలోకి చేర్చడమైనది. కావున, ఫైనాన్స్ & అక్కౌంట్స్ అధికారులంతా తమ తమ జిల్లాలలో ఎం.ఐ.ఎస్. కో-ఆర్డినేటర్లందరినీ నెల నెలా సమావేశపరచి ఆర్థిక సమీక్షలు చేయాలి మరియు లెక్కల నిర్వహణపై కార్యశాలలు నిర్వహించాలని ఇందుమూలముగా ఆదేశించడమైనది.

IV. ఎం.ఐ.ఎస్. కో-ఆర్డినేటర్లందరూ ఆర్థిక నిర్వహణ, గ్రాంట్ల వినియోగము, లెక్కల నిర్వహణ, బిల్లులు, బ్యాంకు లావాదేవీల సమన్వయము తదితర అంశములపై రా.వి.మి. నుండి జారీ చేసిన ఆదేశములు, నిబంధనలు ఎప్పటికప్పుడు మండల విద్యాధికారికి మరియు ప్రధానోపాధ్యాయులకు తెలియపరుస్తూ ఉండాలి.

V. మండల విద్యాధికారులు మరియు ప్రధానోపాధ్యాయులు రా.వి.మి.(స.శి.అ.) నిధులకు సంబంధించిన లెక్కలను సమీక్షించుటకు, ఆర్థిక నివేదికలు తయారు చేసి జిల్లా ఫైనాన్స్ & అక్కౌంట్స్ అధికారులకు సమర్పించుటకు తమ తమ లెక్కల రికార్డులను లేదా సమాచారమును సంబంధిత ఎం.ఐ.ఎస్. కో-ఆర్డినేటర్లకు అందించాలి. నెల వారీ ఆర్థిక సమీక్షా నివేదికలు తదితర అవసరముల నిమిత్తము వారికి బ్యాంకు లావాదేవీల జాబితాను తెచ్చుటకు తగు అధికారమును అప్పగించాలి. ఈ నిర్దేశములకు అనుగుణముగా మండల విద్యాధికారులు మరియు ప్రధానోపాధ్యాయులు నడుచుకోనేటట్లుగా ఫైనాన్స్ & అక్కౌంట్స్ అధికారి చూడవలెను. ఎవరైనా నిరవధికముగా ఉల్లంఘించినచో లేదా ఉపేక్షించినచో సదరు విషయమును రాష్ట్ర కార్యాలయమునకు తగు చర్యలను ప్రతిపాదిస్తూ నివేదించవలెను.

VI. విద్యా సంబంధిత విషయములపై మండల విద్యాధికారులు మరియు ప్రధానోపాధ్యాయులు దృష్టి కేంద్రీకరించవలసి యున్నందున, ఎం.ఐ.ఎస్. కో-ఆర్డినేటర్లు రా.వి.మి. నిధులకు సంబంధించి అన్ని లెక్కల రికార్డుల నిర్వహణను చేపట్టవలసి యున్నది.

VII. మండల ఎం.ఐ.ఎస్. కో-ఆర్డినేటర్ తన మండలములోని అన్ని ఉప జిల్లా స్థాయి కార్యాలయములకు సంబందించి పెండింగులో ఉన్న అడ్వాన్సుల విషయమై నెల వారీ నివేదికలు ఇస్తూ వినియోగ ధృవ పత్రములు రాబట్టి జిల్లా ఫైనాన్స్ & అక్కౌంట్స్ అధికారికి అందజేయవలెను. విద్యాధికారులు మరియు ప్రధానోపాధ్యాయులు ఖర్చు కాని మిగులు నిధులను సరెండర్ చేసేలా కృషి చేయవలెను.

VIII. ఏ.జి., అంతర్గత లెక్కల తనిఖీ మరియు స్టాట్యుటరీ ఆడిట్ జరుగు సందర్భములలో సంబంధిత ఉప జిల్లా స్థాయి కార్యాలయముల లెక్కల రికార్డులను సమర్పించుట తదితర అంశములలో సమన్వయ పరచవలసిన బాధ్యత ఎం.ఐ.ఎస్. కో-ఆర్డినేటర్ ది.

IX. ఎం.ఐ.ఎస్. కో-ఆర్డినేటర్ లు ఆర్ధిక సమీక్షా నివేదిక' తదితర అవసరమైన నివేదికలు సమర్పించిన తర్వాత మాత్రమే జిల్లా ఫైనాన్స్ & అక్కౌంట్స్ అధికారి వారి యొక్క గౌరవ వేతన బిల్లులను అనుమతించ వలయును.

X. మండల స్థాయిలోని ఎం.ఐ.ఎస్. కో-ఆర్డినేటర్ లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు మరియు క్లస్టర్ రిసోర్స్ పర్సన్ల యొక్క గౌరవ వేతనములు పూర్తిగా రాజీవ్ విద్యా మిషన్ నిధుల నుండి చెల్లించు చున్నందున వారి సేవలను రా.వి.మి.కి సమర్పించాల్సిన నివేదికల తయారీకి మాత్రమే వినియోగించవలెను. ఇతర కార్యకలాపములకు వారి సేవలను మళ్ళించరాదు.

XI. అధికారిక నెట్-సెట్టర్ లేదా ఇంటర్నెట్ మోడెమ్ ను ఎం.ఐ.ఎస్. కో-ఆర్డినేటర్ మాత్రమే హేండిల్ చేయవలెను. డేటా ఎంట్రీ ఆపరేటర్ తన బాధ్యతను ఎం.ఐ.ఎస్. కో-ఆర్డినేటర్ మార్గదర్శకత్వంలో నిర్వర్తించవలెను. ఎట్టి పరిస్థితులలోను అడిగిన నివేదికలు సకాలములో సమర్పించునట్లుగా వారిద్దరూ సమన్వయముతో పని చేయవలెను.

XII. ఎం.ఐ.ఎస్. కో-ఆర్డినేటర్లు తమ విధుల నిర్వహణలో తిరుగుటకు మరియు సంబందితులతో సమాచార వినిమయము నెరపుటకు సంబంధిత విద్యాధికారి **ఎం.ఆర్.సి. గ్రాంటు నుండి** ఈ క్రింది మొత్తములు చెల్లించ వలెనని నిర్దేశించడమైనది.

**మొబైల్ సిమ్ రీచార్జి నిమిత్తము నెలకు రూ.౩౦౦ /-లు ఎం.ఆర్.సి. గ్రాంటు నుండి**

**నిర్ణీత ప్రయాణ భత్యము నిమిత్తము రూ.౩౦౦/-లు ఎం.ఆర్.సి. గ్రాంటు నుండి**

XIII. యావన్మంది ఫైనాన్స్ & అక్కౌంట్స్ అధికారులు తమ జిల్లాలోని మండల ఎం.ఐ.ఎస్. కో-ఆర్డినేటర్లతో నెల వారీ సమీక్షా సమావేశములను ఏర్పాటు చేసి ఉప జిల్లా స్థాయి

కార్యాలయములకు సంబంధించి ఆర్థిక నిర్వహణపరముగా అన్ని విషయములు చర్చించవలెను. రాష్ట్ర ప్రాజెక్ట్ కార్యాలయములో సమీక్షా సమావేశమునకు హాజరైనపుడు ఫైనాన్స్ & అక్కౌంట్స్ అధికారులు సదరు జిల్లా స్థాయి సమావేశమునకు సంబంధించిన మినిట్స్ నివేదించవలెను. జిల్లా పరిస్థితులకు అనుగుణముగా తగు విధముగా తదుపరి శిక్షణా కార్యక్రమములను నిర్వహిస్తూ ఉండవలెను. అదే విధముగా నిబంధనలు అతిక్రమించే ఉప జిల్లా స్థాయి కార్యాలయముల విషయములో కార్యాచరణ ప్రణాళికలు తయారు చేసుకుంటూ ప్రాజెక్ట్ అధికారికి సమర్పించి రాష్ట్ర కార్యాలయమునకు సమాచారమును అందించవలెను.

(శ్రీమతి వి. ఉషారాణి, ఐ.ఏ.ఎస్.)
రాష్ట్ర పథక నిర్దేశకులు, రా.వి.మి. &
పాఠశాల విద్యా సంచాలకులు & నిర్దేశకులు.

**వారికి:**

యావన్మంది జిల్లా కలెక్టర్లు & రా.వి.మి.(స.శి.అ) జిల్లా ప్రాజెక్ట్ కార్యాలయముల అధ్యక్షులకు.
రాష్ట్రములో గల యావన్మంది ఎం.ఐ.ఎస్. కో-ఆర్డినేటర్లు & సి.ఆర్.పి.లకు.
యావన్మంది జిల్లా ప్రాజెక్ట్ అధికారులకు.
యావన్మంది జిల్లా ప్రాజెక్ట్ కార్యాలయముల ఫైనాన్స్ & అక్కౌంట్స్ అధికారులకు.
రాష్ట్ర వ్యాప్తముగా ఉన్న యావన్మంది మండల విద్యాధికారులకు (సంబంధిత ప్రాజెక్ట్ అధికారుల ద్వారా).
రాష్ట్ర వ్యాప్తముగా ఉన్న యావన్మంది ప్రధానోపాధ్యాయులకు (సంబంధిత ప్రాజెక్ట్ అధికారుల ద్వారా).